కథ

**"వాళ్లు ఎల్లుండి వస్తారు. మధ్యవర్తి చేత కబురం పించారు" అన్నం కలుపుతూ అన్నాడు జగన్నాథం.**

**ఆ మాట ఇంట్లో వాళ్లంతా విన్నారు. అందరితోపాటూ శైలజ కూడా!**

'వాళ్లు' అంటే తనని చూడ్డానికొచ్చే పెళ్లివారనీ, ఆ లెక్కన ఎల్లుండే తనకి పెళ్లిచూపులనీ ఆమెకి అర్థమైంది.

నోరంతా చేదుగా అయిపోయింది. గుండెలో ఏదో తెలియని బాధ గడ్డలా మారి అడ్డుపడడంతో ముద్ద దిగడం కష్టమైంది. కానీ హఠాత్తుగా కంచం ముందు నుంచి లేచిపోతే ఇంట్లో అందరికీ అనుమానం వస్తుందని అతికష్టం మీద తనని తాను అదుపుచేసుకుంది. ఏవో నాలుగు మెతుకులు తిన్నాననిపించి కంచం ముందు నుంచి లేచిపోయింది.

అస్థిమితంగా అటూఇటూ పచార్లు చేస్తుంటే, అప్పుడు తట్టింది వెంటనే ఏం చెయ్యాలో!

ఎవరూ లేకుండా చూసి- మెల్లగా అన్నగారి దగ్గరకి చేరింది.

''నీతో కొంచెం మాట్లాడాలి'' అంది.

''ఏవిటో చెప్పు'' అన్నాడతను.

''ఇక్కడ కాదు... డాబా మీదకెళ్లి మాట్లాడుకుందాం'' అర్థించింది.

అభ్యంతరం చెప్పలేదతను.

ఇద్దరూ కలిసి పైకి వెళ్లి ఒక మూలగా కూర్చున్నారు.

''ఇప్పుడు చెప్పు... ఏవిటి సంగతి?'' చెల్లెలు సంశయించడం చూసి తనే అడిగాడు.

''అదే... ఎల్లుండి నాకు పెళ్లిచూపులు కదా! ఆ విషయం మాట్లాడదామనే..'' అర్థోక్తిలో ఆగి భయం భయంగా అన్నగారి ముఖంలోకి చూసింది.

అది గమనించి చిన్నగా నవ్వాడతడు. ''ఈ పెళ్లిచూపులు నీకు ఇష్టం లేదు అంతేగా?'' అడిగాడు నవ్వుతూనే.

ఆశ్చర్యపోయింది శైలజ. ''నేను... నీకెలా తెలుసు?'' అడిగింది.

''ఇదొక్కటే కాదు, నువ్వు కిరణ్‌ని ప్రేమిస్తున్న విషయం కూడా తెలుసు నాకు. మీ ఇద్దర్నీ పార్క్‌లో చూసింది నేనే. ముందుగా నీకు పెళ్లిచూపుల్ని, ఆ తర్వాత త్వరగా పెళ్లి చేసెయ్యమనీ నాన్నగారికి చెప్పిందీ నేను'' తాపీగా చెప్పాడు.

నెత్తిన పిడుగులు పడ్డట్టుగా అదిరిపోయింది శైలజ. అన్నగా సహాయం చెయ్యలేకపోయినా తన మానాన తనని వదిలేయకుండా నిగట్టుకుని మరీ తమ ప్రేమకి సమాధి కట్టడానికి ప్రయత్నిస్తున్న అతన్ని చూస్తుంటే ఆమెకి అసహ్యం వేసింది.

గుండె మండిపోయింది.

''ఎందుకింత ద్రోహం తలపెట్టావు?'' కళ్లలో

# బంధం



నిప్పులు రాల్తుండగా ఆవేశంగా అడిగింది.

''ఇదంతా నీ మంచికే. ఈ విషయం నీకు తర్వాత అర్థమవుతుంది. ఇంతకంటే ఇంక నన్నేమీ అడగకు'' చెప్పేసి ఇక తను మాట్లాడాల్సిందేమీ లేనట్టుగా అక్కడి నుంచి వెళ్లిపోయాడతడు.

**ఎ.కె.వి.రత్నమాల**

నిశ్చేష్టురాలయింది శైలజ.

నిజానికి శైలజ ఇష్టపడుతున్న కిరణ్ ఆమెకి స్వయానా మేనత్త కొడుకు. అయితే ఒకప్పుడు చెల్లెలు తను చూసిన సంబంధాన్ని కాదని తనకి నచ్చిన వాడిని పెళ్లి చేసుకుని వెళ్లిపోయి... తమ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసిందన్న కారణంగా కిరణ్ తల్లి మీద ద్వేషం పెంచుకున్నాడు జగన్నాథం. ఆనాటి నుంచి నేటి వరకూ రెండిళ్ల మధ్యా రాకపోకల్లేవు కానీ ఏదో విధంగా వాళ్ల మంచి చెడ్డలు వీళ్లకీ వీళ్ల బాగోగులు వాళ్లకీ తెలుస్తూనే వున్నాయి. ఆ విధంగానే శైలజ, కిరణ్‌లు ఒకరికొకరు తారసపడ్డారు. ఆ క్షణం నుంచి ఒకరి మీద మరొకరు అభిమానం పెంచుకున్నారు. చివరికది ప్రేమగా మారింది. అందుకే కిరణ్‌ని తప్ప మరెవర్నీ పెళ్లిచేసుకోకూడదని నిశ్చయించుకుంది. ఆ విధంగా విడిపోయిన రెండు కుటుంబాల్నీ తిరిగి కలపాలనుకుంది. ఆ నిర్ణయంతోనే ఈ పెళ్లిచూ

# హలో ఫ్రెండ్

**టి.రామ్**
చదువు:ఇంటర్,
వయసు:17సం.లు, హాబీలు:క్రికెట్,
అడ్రస్:టి.రామ్, సన్నాఫ్ రాజయ్య
కాట్రపల్లి పోస్ట్, హుజురా
బాద్-505480

**ఎం.డి.అల్లావుద్దీన్**
చదువు:ఫిల్మ్ టెక్నాలజీ,
వయసు:28సం.లు, హాబీలు:సిని
మాలు చూడడం,
అడ్రస్:ఎం.డి.అల్లావుద్దీన్,
ఇం.నెం:17-8-132, వరంగల్

**మహేష్**
చదువు:బి.కాం,
హాబీలు:సంగీతం, అడ్రస్:మహేష్,
ఇం.నెం:15/49-1, రాణిపేట రెండో
వీధి, గూడూరు-524101

**జగదీష్**
చదువు:బిసిఏ, హాబీలు:క్రికెట్,
అడ్రస్:జగదీష్, ఇం.నెం:15/49-1,
రాణిపేట రెండోవీధి,
గూడూరు-524101

**కె.నాగరాజు**
హాబీలు:పుస్తక పఠనం,
అడ్రస్:కె.నాగరాజు, కేరాఫ్
ఎస్.కె.టి.గ్యారేజ్, న్యూభారత్ అపా
ర్ట్‌మెంట్స్ వెనుక, సంతోష్‌నగర్,
చెంబూర్, ముంబయ్-400074

**ఎస్.విశాల్**
హాబీలు:మ్యూజిక్,
అడ్రస్:ఎస్.విశాల్, కేరాఫ్
కెవి.సుబ్బారావు, అపెక్స్ బిల్డింగ్,
పైడయ్య స్ట్రీట్, లక్ష్మీపేట, విజయ
వాడ

**బొబ్బిలి రాజు**
చదువు:బి.కాం,
వయసు:18సం.లు, హాబీలు:కలం
స్నేహం, అడ్రస్:బొబ్బిలిరాజు, కేరాఫ్
శివప్రసాద్ సైకిల్ షాప్, నాడు వీధి,
చోడవరం-531036

**బొడ్డు దుర్గారావు**
చదువు:బి.ఏ,
వయసు:23సం.లు, హాబీలు:కలం
స్నేహం, అడ్రస్:బొడ్డు దుర్గారావు,
రామాలయం వీధి, తాడితోట, రాజ
మండ్రి

**ముక్కెర సంపత్‌కుమార్**
చదువు:ఎం.ఏ,
వయసు:26సం.లు, హాబీలు:కవి
తలు రాయడం, అడ్రస్:ముక్కెర
సంపత్‌కుమార్, చౌటపల్లి, హుస్నా
బాద్-505466

**ఎస్.మోహన్‌కుమార్**
వయసు:16సం.లు,
హాబీలు:చిత్రలేఖనం,
అడ్రస్:ఎస్.మోహన్‌రావు, సన్నాఫ్
సాయిబాబు, ఇం.నెం:12-2-78,
నెహ్రూ మార్కెట్, భద్రా
చలం-507111

**టి.మహేంద్రబాబు**
చదువు:ఇంటర్, హాబీలు:క్రికెట్,
అడ్రస్:టి.మహేంద్రబాబు, సన్నాఫ్
జయరాంరెడ్డి, గొడుగుమానిపల్లె,
పెనుమూరు, చిత్తూర్-517126

**ఎ.నాగరాజు**
చదువు:బి.ఏ,
వయసు:20సం.లు, హాబీలు:క్రికెట్,
అడ్రస్:ఎ.నాగరాజు, సన్నాఫ్ వెంక
టయ్య, గాంధీకట్ట, తాడిపత్రి-515411

**కె.ఉమాశంకర్‌రావు**
చదువు:ఇంటర్,
వయసు:16సం.లు, హాబీలు:టీవీ
చూడడం, అడ్రస్:కె.ఉమాశంకర్
రావు, సన్నాఫ్ రామమూర్తి, నేతాజీ
వీధి, నరసన్నపేట-532421

**ఆర్.విజయ్‌కుమార్**
చదువు:బి.ఏ,
వయసు:22సం.లు, హాబీలు:కలం
స్నేహం, అడ్రస్:ఆర్.విజయ్‌కుమార్,
కేరాఫ్ వీరభద్రయ్య, మాచవరం,
గుంటూరు-522435

**జిక్కం పృథ్వీరాజ్**
చదువు:బి.యస్సీ,
వయసు:31సం.లు, హాబీలు:క్రికెట్,
అడ్రస్:జిక్కం పృథ్వీరాజ్, కేరాఫ్
కోహినూర్ లేడీస్ ఎంపోరియం,
మోర్తాడ్-503225

**టి.నాగార్జున**
చదువు:బి.ఏ,
వయసు:21సం.లు,హాబీలు:మ్యూ
జిక్, అడ్రస్:టి.నాగార్జున, మాడిక్రా
స్‌రోడ్, గంధ్రా పల్లిపోస్ట్-517432

**జి.బాలకృష్ణ**
చదువు:గ్రాడ్యుయేషన్,
వయసు:25సం.లు,
హాబీలు:పుస్తక పఠనం,
అడ్రస్:జి.బాలకృష్ణ, గంధ్రాజుపల్లి,
గంగవరం మండలం-517432

**ఆర్.సి.సోమశేఖర్**
చదువు:ఇంటర్.వయసు:18స
ం.లు, హాబీలు:కలం స్నేహం,
అడ్రస్:ఆర్.సి.సోమశేఖర్, రామా
పురం, దాసర్లపల్లి, చిత్తూరుజిల్లా ★

పుల్ని ఏదో విధంగా ఆపాలనుకుంది.

కానీ... అన్నగారి ప్రవర్తన చూశాక, తన ఆశయసాధనకి ఇంట్లో వాళ్ల సహాయం లభించదని తెలిసిపోయింది. అందుకే- బాగా ఆలోచించి, తన సమస్యని కిరణ్ ముందు పెట్టాలని నిర్ణయించుకుంది.

ఐడియా రావడమే ఆలస్యం ఫ్రెండ్ ఇంటికని చెప్పి ఇంట్లోంచి బయటపడింది. కిరణ్‌కి ఫోన్ చేసి, ''నీతో చాలా మాట్లాడాలి. అర్జంటుగా పార్క్‌కొచ్చేయ్'' అని చెప్పింది.

చెప్పినట్టుగానే శైలజ వెళ్లేసరికి ఆమెకోసం పార్క్‌లో సిద్ధంగా ఉన్నాడు కిరణ్.

''ఏమిటి రమ్మన్నావ్? ఇంట్లో ఏదైనా గొడవ జరిగిందా?'' ఆమె ముఖంలో కదలాడుతున్న ఆందోళన గమనించి కంగారుగా అడిగాడు.

''ఎల్లుండి నాకు పెళ్లిచూపులు జరగబోతున్నాయి'' నిస్సహాయంగా చెప్పింది.

''ఇంత హడావిడిగా ఏవిటీ ఏర్పాటు?'' ఆరా తీశాడు.

''మా అన్నయ్యకి మన విషయం తెలిసిపోయింది. వాడే చేశాడు ఇదంతా'' చెప్పింది.

''ఇప్పుడేం చేద్దాం?'' బేలగా మళ్లీ తనే అడిగింది.

''వెంటనే వెళ్లి ఏ గుళ్లోనో పెళ్లి చేసుకుందాం'' క్షణం ఆలోచించి చెప్పాడు.

''కానీ ఒక్క షరతు'' మళ్లీ అతనే అన్నాడు.

''ఏమిటది?'' భృకుటి ముడేసి అడిగింది శైలజ.

''నువ్వు నా భార్యవైన తర్వాత, వాళ్లకి కూతురివన్న సంగతి మర్చిపోవాలి. ఆ ఇంటితో నీకున్న బంధాలన్నీ పూర్తిగా తెంచేసుకోవాలి. అప్పుడే నేను మీ నాన్న మీద గెలుపు సాధించినట్టవుతుంది. ఏమంటావు?'' అడిగాడు.

''అంటే... నువ్వు నన్ను ప్రేమించిందీ, పెళ్లి చేసుకోవాలనుకుంటుందీ...''

''ఇన్నాళ్లూ మా అమ్మని అవమానాలపాలు చేసిన మీ కుటుంబానికి గుణపాఠం చెప్పడానికే. అంచేత బాగా ఆలోచించుకుని ఏ విషయం చెప్పు'' అన్నాడు కిరణ్.

శైలజకి అసలు విషయం అర్థమయింది. గాఢంగా నిట్టూర్చింది.

''ఇక ఇందులో ఆలోచించేందుకు ఏంలేదు'' స్థిరంగా అంది.

''అంటే?'' అర్థం కానట్టు అడిగాడు.

''నేను మన రెండు కుటుంబాల గురించీ ఆలోచించాను. నువ్వు మీ ఒక్కడి కుటుంబం గురించే ఆలోచించావు. నేను ప్రేమకి ప్రాముఖ్యమిస్తే నువ్వు పంతానికి ప్రాముఖ్యమిచ్చావు. ఇవన్నీ ఒక ఎత్తయితే, నన్ను నా వాళ్లని మర్చిపోమని షరతు పెట్టావు చూడు... అదొక్కటీ ఒక ఎత్తు. పెళ్లయిన ఆడది పసుపు కుంకాలకీ తాళి కట్టిన భర్తకీ ప్రాముఖ్యమిస్తే పెళ్లికాని ఆడపిల్ల పుట్టింటి వైపే మొగ్గుతుంది. నేనూ అంతే! నిజానికి నా దృష్టిలో జన్మనిచ్చి కనిపెంచిన అనుబంధం కంటే మధ్యలో వచ్చి మనసిచ్చిన బంధం ఏమాత్రం ఎక్కువ కాదు. నీ షరతుని పెళ్లికి ముందే చెప్పి నేను నా వాళ్లనుంచి దూరం కాకుండా చేసినందుకు నీకు నా కృతజ్ఞతలు'' చెప్పేసి అక్కడి నుంచి ముందుకు కదిలిందామె.

వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోతున్న ఆమెని నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు కిరణ్. ✪